ప్రజా పాలనతో ప్రతి పేదవాడికి లబ్ధి

- అభయ హస్తం దరఖాస్తుల స్వీకరణలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం
- పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు



నార్కట్‌పల్లి : ప్రజా పాలన కార్యక్రమంలో మాట్లాడుతున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నార్కట్‌పల్లి : ప్రజా పాలన కార్యక్రమం ద్వారా ప్రతి పేదవాడికి లబ్ధి చేకూరుతుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని బెండల్‌పహాడ్, చౌడంపల్లి, నార్కట్‌పల్లి, మాదవ ఎడవల్లి, గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. నార్కట్‌పల్లి, చౌడంపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే పాల్గొని ప్రజలకు నుంచి దరఖాస్తులు స్వీకరించి మాట్లాడారు. ఆయా కార్యక్రమాల్లో మండల ప్రత్యేక అధికారి వెంకటయ్య, ఎంపీడీఓ జి.యాదగిరి, తహసీల్దార్ పద్మ, సూపరింటెండెంట్ ప్రదీప్, సీఐ మహేష్, అరుణ్‌కుమార్, సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి, ఎంపీటీసీ పాశం శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, మాజీ జెడ్పీటీసీలు అల్లుబెల్లి రవీందర్‌రెడ్డి, దూదిమెట్ల సత్తయ్య, వడ్డే భూపాల్ రెడ్డి, గిరి, తోడుసూరి నర్సింహ, సైదులు, ప్రజ్ఞాపురం సత్తి, సమద్ తదితరులు పాల్గొన్నారు.

2901 దరఖాస్తులు

మండలంలో మంగళవారం నార్కట్‌పల్లి, బెండల్ పహాడ్, చౌడంపల్లి, మాదవ ఎడవల్లి గ్రామాల్లో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో 2901 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీఓ యాదగిరి తెలిపారు. నార్కట్‌పల్లిలో 968, బెండల్‌పహాడ్‌లో 302, చౌడంపల్లి 309, మాదవ ఎడవల్లిలో 482 దరఖాస్తులను గ్రామ స్థాయి అధికారులకు ప్రజలు అందజేసినట్లు తెలిపారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

నకిరేకల్ : ప్రజలకు పాలన చేరువ చేయడానికి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. నకిరేకల్ మున్సిపాలిటీ లోని 6,17,18,19వ వార్డుల్లో మంగళవారం నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ కమిషనర్ బాలాజీ, కాంగ్రెస్ నేత దైద రవీందర్, ఆయా వార్డుల కౌన్సిలర్లు మట్టిపల్లి కవితావీరు, పల్లె విజయ్, దైద స్వప్న తదితరులు పాల్గొన్నారు. మండలంలోని చందంపల్లి, నెల్లిబండ, గొల్లగూడెం గ్రామాల్లో జరిగిన ప్రజా పాలన కార్యక్రమాల్లో ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు, తహసీల్దార్ ప్రసాద్‌నాయక్, ఎంపీడీఓ రమేష్ దీన్‌దయాళ్ తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కోరారు. చిట్యాల మండలం వట్టిమర్తి, తాళ్ళవెల్లెంల గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన ప్రజా పాలన అభయహస్తం ఆరు గ్యారంటీ స్కీంల దఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆయా కార్యక్రమాల్లో తాళ్ళవెల్లెంల సర్పంచ్ జనగాం రవీందర్‌గౌడ్, ఎంపీటీసీ వడ్డెపల్లి లక్ష్మయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, తహసీల్దార్ జి.దశరథ, ఎంపీఓ పద్మ, వట్టిమర్తి సర్పంచ్ బుర్రి రవీందర్‌రెడ్డి, ఉప సర్పంచ్ సాగర్ల నరేష్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ నర్రా మోహన్‌రెడ్డి, ఎంపీడీఓ బి.లాజర్, చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ చిన మల్లయ్య, సీఐ మహేష్, ఎస్ఐ రవి పాల్గొన్నారు. చిట్యాల మున్సిపాలిటీలోని 10, 11, 12వ వార్డుల్లో మంగళవారం ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఆరు గ్యారంటీ స్కీంలకు దరఖాస్తులను మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మందడి రామదుర్గారెడ్డి, వార్డు కౌన్సిలర్లు సిలివేరు మౌనిక, గోదుమగడ్డ పద్మ, రెముడాల లింగస్వామి, కోనేటి కృష్ణ, బెల్లి సత్తయ్య, డీసీసీ నాయకులు పోకల దేవదాసు, ఏనుగు అంజిరెడ్డి, జడల చినమల్లయ్య, సాగర్ల గోవర్ధన్, జిట్ట చంద్రకాంత్, రెముడాల మధు, బొబ్బల రాంరెడ్డి పాల్గొన్నారు.



నల్లగొండ టూటౌన్: ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు



కట్టంగూర్ : బొల్లేపల్లి గ్రామంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య

అర్హులందరికీ ఆరు గ్యారంటీ పథకాలు

నల్లగొండ టూటౌన్: పట్టణంలో అర్హులైన వారందరికీ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాలను అందజేయనుందని మున్సిపల్ కమిషనర్ కందుకూరి వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం నల్లగొండ పట్టణంలోని వివిధ వార్డుల్లో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. పలుచోట్ల దరఖాస్తుల స్వీకరణను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారంటీల పథకాల కోసం మున్సిపాలిటీలోని 48 వార్డుల్లో ప్రతి రోజు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, ప్రజలు ఆయా వార్డుల్లోని కౌంటర్ల వద్ద దరఖాస్తులు అందజేయాలని కోరారు. ఈ నెల 6వ తేదీలోగా ప్రజలు తమ దరఖాస్తులు మున్సిపల్ ఉద్యోగులకు అందించాలన్నారు. మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, ఈఈ రాములు, ఏసీపీ నాగిరెడ్డి, ఆర్వో ఆరిఫుద్దిన్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కట్టంగూర్ : ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని మునుకుంట్ల, బొల్లేపల్లి, పరడ గ్రామాల్లో అధికారులు గ్రామ సభలు నిర్వహించి ఆరు గ్యారంటీలకు సంబంధించిన దరఖాస్తులను ప్రజల నుంచి స్వీకరించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య, వైస్ ఎంపీపీ గడుసు కోటిరెడ్డి, మాజీ జెడ్పీటీసీలు సుంకరబోయిన నర్సింహ, మాద యాదగిరి, సర్పంచ్‌లు గడుసు అనితసుధీర్‌రెడ్డి, పుట్ట సృజనవెంకట్ రెడ్డి, ఎంపీటీసీ వల్లపు నాగలక్ష్మిశ్రీనివాసరెడ్డి, ఉప సర్పంచ్ ఎర్ర వెంకన్న, పెద్ది యాదగిరి, తహసీల్దార్ స్వప్న, ఎంపీడీఓ సునిత, ఆర్ఐ కుమార్‌రెడ్డి, అథర్ ఫర్వేజ్, ఏపీఎం వినోద, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

కనగల్: ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని దోరెపల్లి గ్రామంలో ఆరు గ్యారంటీ స్కీంల కోసం దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సోమసుందర్‌రెడ్డి, పీఆర్ ఏఈ శ్రీనివాస్, సర్పంచ్ అయితగోని యాదయ్యగౌడ్, ఉప సర్పంచ్ దాసరి వెంకన్న, శేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.

కేతేపల్లి: ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మండలంలోని చెర్కుపల్లి, గుడివాడ గ్రామాల్లో అధికారులు గ్రామసభలు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. గుడివాడలో 866, చెర్కుపల్లిలో 1028 దరఖాస్తులు స్వీకరించామని అధికారులు తెలిపారు. సర్పంచులు కట్ట శ్రవణ్, చినబొస్క ప్రసాద్, తహసీల్దారు ఎస్.మధుసూదన్ రెడ్డి, ఎంపీడీఓ హరికృష్ణ, పీఆర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు మౌనిక, సంపత్‌రావు పాల్గొన్నారు.

శాలిగౌరారం: మండలంలోని అడ్లూరు, అంబారిపేట, మనిమద్దె గ్రామాల్లో మంగళవారం ప్రజా పాలన కార్యక్రమంలో కొనసాగింది. అడ్లూరులో ఎంపీఓ సుధాకర్, అంబారిపేటలో తహసీల్దార్ పాల్‌సింగ్, మనిమద్దెలో ఎంపీడీఓ లక్ష్మయ్య దరఖాస్తులను స్వీకరించారు.

చండూరు : గట్టుప్పల్, చండూరు మండలాల్లో ప్రజా పాలన గ్రామ సభలు కొనసాగుతున్నాయి. మంగళవారం చండూరు మండలం ఇడికూడ, కస్తాల, దోనిపాముల, గట్టుప్పల్ మండలం పరిధిలోని తేరట్‌పల్లి గ్రామాల్లో ప్రజా పాలన గ్రామ సభలు కొనసాగాయి. ఇప్పటివరకు మొత్తం 2228 మంది ఆయా పథకాల లబ్ధి కోసం దరఖాస్తులు చేసుకున్నారు.

మర్రిగూడ: మండలంలోని కమ్మగూడ, లెంకలపల్లి, వెంకేపల్లి, యరగండ్లపల్లి గ్రామాల్లో మంగళవారం అధికారులు గ్రామసభలు నిర్వహించి ప్రజా పాలన దరఖాస్తులను స్వీకరించారు. తహసీల్దార్ బి.శ్రీనివాసులు, ఎంపీడీఓ జె.వెంకటేశ్వర్‌రావు, డీటీ జూటూరు తారకరామన్, సూపరింటెండెంట్ యాకుబ్, ఏపీఎం హరి, ఏపీఓ వెంకటేశం, సర్పంచ్‌లు పాక నగేష్‌యాదవ్, మార్నేని నిర్మలాలూర్దయ్య, కొర్ర శ్రీనునాయక్, మాడం శాంతమ్మవెంకటయ్య, అధికారులు పాల్గొన్నారు.

నాంపల్లి : ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా నాంపల్లి మండలంలోని ముష్టిపల్లి, కేతపల్లి, చల్లవానికుంట, టీపీ గౌరారం గ్రామాల్లో మంగళవారం అధికారులు ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకున్నారు. ఆయా గ్రామాల్లో 1533 దరఖాస్తులు అందాయని అధికారులు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రామచంద్రయ్య, ఇన్‌చార్జ్ ఏపీఎం సత్యనారాయణ, సర్పంచ్‌లు హేమలత, గుండాల అంజయ్య, కొమ్ము యాదయ్య, భిక్షం తదితరులు పాల్గొన్నారు.



కనగల్: దోరెపల్లిలో..



నాంపల్లి : దరఖాస్తులు తీసుకుంటున్న అధికారులు



చండూరు : కస్తాల గ్రామంలో..

క్లుప్తంగా

విరాళం అందజేత



విరాళం అందజేస్తున్న బొల్లం వెంకన్న

మునుగోడు: మండల కేంద్రంలోని ఏసునామకరణ చర్చి అభివృద్ధికి మునుగోడు పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు బొల్లం వెంకన్న యాదవ్ మంగళవారం రూ.లక్ష విరాళాన్ని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్ నేత చేతులమీదుగా చర్చి ఫాదర్ ధన్‌రాజ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముకల మల్లయ్య, ముచ్చపోతుల శ్రీనివాస్, కాటం వెంకన్న, ఇరేళ్ల సైదులు, పందుల సంపత్, ఇటికలపాటి మధు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ



చిన్నారులతో ఎంపీపీ శ్రీదేవి

నకిరేకల్ : మండలంలోని నెల్లిబండ ప్రాథమిక పాఠశాలను మంగళవారం ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. చిన్నారులతో పాఠాలు చదివించి, రాయించారు. ఆమె వెంట ఎంపీడీఓ రమేష్ దీన్‌దయాళ్ ఉన్నారు.

దుప్పట్ల పంపిణీ



దుప్పట్లు అందజేస్తున్న రవి

మునుగోడు: మండలంలోని చొల్లేడు గ్రామ ఉప సర్పంచ్ గోదాల శంకర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా మంగళవారం ఆ గ్రామంలోని వృద్ధులకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నారబోయిన రవిముదిరాజ్ చేతులమీదుగా దుప్పట్లు పంపిణీ చేశారు. ఎంపీటీసీ వనం నిర్మలయాదయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి, కోఆప్షన్ సభ్యుడు ఎండీ రఫీక్, జంగిలి నాగరాజు, బుడిగపాక రవి, వనం రవి, చిలుముల సత్తయ్య, బొడ్డు శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

బేటీ బచావో బేటీ పడావో



అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్

నార్కట్‌పల్లి: మండలంలోని బ్రాహ్మణ వెల్లంల గ్రామ పంచాయతీ ఆవరణలో మంగళవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సర్పంచ్ యానాల మాధవి అశోక్‌రెడ్డి, సూపర్‌వైజర్లు సరిత, అంజమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, కృష్ణారెడ్డి, ఎంకేఎస్ కోఆర్డినేటర్లు ఝాన్సి, సునీత, అంగన్‌వాడీ టీచర్లు మౌనిక, శంకరమ్మ పాల్గొన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

చిట్యాల: మండల పరిషత్ సర్వసభ్య సమావేశం చిట్యాల ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ బి.లాజర్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

బంక్‌ల వద్ద బారులుదీరిన వాహనదారులు



మర్రిగూడలో పెట్రోల్ బంక్ వద్ద బారులుదీరిన వాహనదారులు

మర్రిగూడ: దేశ వ్యాప్తంగా పెట్రోల్ బంక్‌లు బంద్ అని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతుండడంతో వాహనదారులు ముందస్తు జాగ్రత్తగా బంక్‌ల వద్ద తమ వాహనాలతో మంగళవారం బారులుదీరారు. మండలంలోని రెండు బంక్‌ల వద్ద వాహనదారులు రాత్రి వరకు క్యూ కట్టారు.

స్కూల్ బ్యాగుల పంపిణీ

చౌటుప్పల్ : మండల పరిధిలోని కుంట్లగూడెం గ్రామంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో మంగళవారం స్కూల్ బ్యాగులు, పాదరక్షలు పంపిణీ చేశారు. అదే విధంగా వైద్య శిబిరం నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దివీస్ ప్రతినిధులు వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ పాల్గొన్నారు.

డస్ట్‌ను తరలిస్తున్న పరిశ్రమ యాజమాన్యం



బూడిదను టిప్పర్‌లో మరోచోటుకు తరలిస్తున్న పరిశ్రమ యాజమాన్యం

చిట్యాల: మండలంలోని వెలిమినేడు గ్రామ పరిధిలో ఉన్న ఎంపీఎల్ పరిశ్రమ నుంచి వెలువడిన డస్ట్(బూడిద)ను బొంగోనిచెర్వు గ్రామానికి చెందిన వైకుంఠధామం వద్ద పారబోసేవారు. కాగా పరిశ్రమ విస్తరణ కోసం ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం ఈ నెల 19వ తేదీన నిర్వహించనున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఆ డస్ట్ (బూడిద) కనిపించకుండా ఉండేందుకు పరిశ్రమ యజమాన్యం పిట్టంపల్లితోపాటు దూర ప్రాంతాలకు భారీ టిప్పర్లలో రెండు రోజులుగా తరలిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న పరిశ్రమతోనే తమ గ్రామం వాయు, జల కాలుష్యంగా మారిందని, పరిశ్రమ విస్తరణ జరిగితే మరింత నష్టం వాటిల్లే అవకాశం ఉందని వెలిమినేడు గ్రామ ఎంపీటీసీ దేశబోయిన స్వరూప నర్సింహ పేర్కొన్నారు. వెంటనే పరిశ్రమ విస్తరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిలిపివేయాలని అధికారులను డిమాండ్ చేశారు.

అయోధ్య రాముడి అక్షింతల ఊరేగింపు



అక్షింతలను ఊరేగిస్తున్న భక్తులు

మర్రిగూడ: అయోధ్య రాముడి అక్షింతలు సోమవారం మండల కేంద్రానికి చేరుకోగా మంగళవారం గ్రామస్తులు ఊరేగింపు నిర్వహించి మండలంలోని అన్ని గ్రామాలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నల్ల యాదయ్య, వైస్ ఎంపీపీ కట్కూరి వెంకటేష్‌గౌడ్, పానుగోటి దామోదర్‌రావు, మిర్యాల రఘురాములు, పూజారి సాయిశర్మ, కొలుకులపల్లి యాదయ్య, పిట్టల శ్రీనివాస్, రాజేందర్‌నాయక్, పగడాల రఘు, ఆంజనేయులు, పగిళ్ల లింగస్వామి, సత్తిరెడ్డి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్లు, డైరీల ఆవిష్కరణ



నల్లగొండ : క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న డీఈఓ



చండూరులో..



మునుగోడులో..



మర్రిగూడ : క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

నల్లగొండ: తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్లను డీఈఓ కార్యాలయంలో డీఈఓ భిక్షపతి మంగళవారం ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షుడు ఇరుగు శ్రీరామ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పాపిరెడ్డి, కంచనపల్లి విజయకుమార్, మల్లికార్జున్, శ్రీనివాస్, ఎం.శ్రీనివాస్, ఎ.శ్రీనివాస్, డి.వెంకట్ రెడ్డి,, వెంకటరెడ్డి, బాలు, నరసింహ పాల్గొన్నారు.

యూటీఎఫ్ ఆధ్వర్యంలో ..

మునుగోడు: యుటీఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం మునుగోడులో సంఘం జిల్లా కార్యదర్శి గేర నర్సింహ విడుదల చేశారు. వీరబ్రహ్మచారి, అంజయ్య, రాంమూర్తి, సత్తిరెడ్డి, చంద్రం, యాదయ్య, మల్లికార్జున్ రెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ..

చండూరు : ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం చండూరు మండల శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర టేబుల్ క్యాలెండర్లను చండూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం ఆవిష్కరించారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు ఎడ్ల భిక్షం, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉదావత్ లచ్చిరాం, మండల అధ్యక్షుడు ఈసం రాంబాబు, ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల యాదగిరి, ఉపాధ్యాయులు బాలస్వామి, యాదగిరి, కౌశల్య, సైదులు, శ్యామ్ కుమార్, చౌకిసింగ్, సరిత, మల్లేశం, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ: టీఎస్ యూటీఎఫ్–2024 క్యాలెండర్‌ను మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాల ఆవరణలో మంగళవారం సంఘం మండల అధ్యక్షురాలు పులిపాటి పరమేశ్వరి, కేజీబీవీ ప్రత్యేకాధికారి జ్యోతి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. సంఘం జిల్లా కార్యదర్శి కసిరెడ్డి కృష్ణారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు, విజయలక్ష్మీ, సునీత, నాగమణి, కవిత, శోభ, లిఖిత, స్వాతి, శారద, హారిక తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీని కలిసిన గోపగాని మాధవి

నల్లగొండ: ఎస్పీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చందనా దీప్తిని మంగళవారం కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆమె వెంట 48వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ పాదం అనిల్ కుమార్ తదితరులు ఉన్నారు.

ప్రముఖులకు న్యూ ఇయర్ శుభాకాంక్షల వెల్లువ



నల్లగొండ టూటౌన్ : గుత్తా సుఖేందర్‌రెడ్డికి బొకే అందజేస్తున్న బండా నరేందర్‌రెడ్డి



నల్లగొండ టూటౌన్ : కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితో బీజేపీ జిల్లా నాయకులు

నల్లగొండ టూటౌన్ : శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిని నల్లగొండలోని ఆయన క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మంగళవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. సుఖేందర్‌రెడ్డితో కేక్ కట్ చేయించి బొకే అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ పెద్దులు, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనం వెంకన్న, ఐతగాని స్వామిగౌడ్, వెంకటేశ్వరావు, హరికృష్ణ, హన్ను, ఇంద్రసేనారెడ్డి, రేగట్టె సైదులు, రవి పాల్గొన్నారు.

కేటీఆర్‌ను కలిసిన సైదిరెడ్డి

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను మంగళవారం నల్లగొండ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి హైదరాబాద్‌లో కలిశారు. బొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

కనగల్: శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిని మంగళవారం నల్లగొండ పట్టణంలోని ఆయన నివాసంలో కనగల్ మండల బీఆర్ఎస్ నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గుత్తాను కలిసిన వారిలో ఎంపీపీ కరీంపాషా, జెడ్పీటీసీ చిట్ల వెంకటేష్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్లు వంగాల సహదేవ రెడ్డి, దోటి శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు కంచరకుంట్ల గోపాల్‌రెడ్డి, అయితగోని స్వామి గౌడ్, కడారి కృష్ణయ్య, కన్నెబోయిన సతీష్, నాగులవంచ వెంకటేశ్వరరావు, కన్నెబోయిన అంజి యాదవ్, వంగాల వెంకటరెడ్డి తదితరులు ఉన్నారు.

కేంద్రమంత్రిని కలిసిన బీజేపీ నాయకులు

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డిని హైదరాబాద్‌లో నల్లగొండకు చెందిన బీజేపీ నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. మంత్రిని కలిసినవారిలో బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారు ప్రసాద్, పార్టీ పట్టణ అధ్యక్షుడు కంకణాల నాగిరెడ్డి, మాజీ కౌన్సిలర్లు బొజ్జ నాగరాజు, రావిరాల వెంకట్, నాయకులు దాసరి సాయి తదితరులు ఉన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన జక్కలి ఐలయ్య

మర్రిగూడ: సీఎం రేవంత్‌రెడ్డిని టీడీపీ మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కలి ఐలయ్యయాదవ్ మంగళవారం కలిశారు. బొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



నల్లగొండ టూటౌన్: కేటీఆర్‌కు బొకే అందజేస్తున్న మందడి సైదిరెడ్డి



మర్రిగూడ : సీఎం రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న జక్కలి ఐలయ్య

నామమాత్రంగా సర్వసభ్య సమావేశాలు !

- ప్రతీసారి పూర్తిస్థాయిలో హాజరుకాని అధికారులు, ప్రజాప్రతినిధులు
- పరిష్కారానికి నోచుకోని ప్రజా సమస్యలు
- నేడు చిట్యాల మండల సర్వసభ్య సమావేశం



చిట్యాల మండల పరిషత్ కార్యాలయం

చిట్యాల: గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం మూడు నెలలకోమారు జరిగే మండల పరిషత్ సర్వసభ్య సమావేశాలను అధికారులతోపాటు ప్రజాప్రతినిధులు సైతం పట్టించుకునే పరిస్థితి లేకపోవడంతో సమావేశాల స్థాయి దిగజారిపోతోంది. ఇందుకు చిట్యాల ఎంపీడీఓ కార్యాలయంలో జరుగుతున్న సర్వసభ్య సమావేశాలే నిదర్శనం. చిట్యాల మండల పరిషత్ కార్యాలయంలో జరిగే ప్రతి సర్వసభ్య సమావేశాన్ని గంట లేదా రెండు గంటల్లోనే ముగిస్తున్నారు. సమావేశానికి వచ్చిన అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు రిజిస్టర్‌లో సంతకాలు చేసి ఇలా వచ్చి..అలా వెళుతున్నారు..

కిందిస్థాయి సిబ్బంది హాజరు..

సర్వసభ్య సమావేశాలకు మండలంలోని 18 గ్రామాల సర్పంచ్‌లకుగాను ఐదారుగురికి మించి హాజరు కావడం లేదు. 12 మంది మండల ప్రాదేశిక సభ్యులకు(ఎంపీటీసీలు)గాను ఏడెనిమిది మందికి మించి హాజరు కావడం లేదు. కోరం పూర్తి కావడంతోనే సమావేశాలను ప్రారంభిస్తున్నారు. సమావేశాలకు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సైతం పూర్తి స్థాయిలో హాజరు కావడం లేదు. కొంతమంది అధికారులు కింది స్థాయి సిబ్బందిని సమావేశాలకు పంపుతున్నారు. మరికొందరు అధికారులు మాత్రం సమావేశాలకు హాజరవుతున్నప్పటికీ తమ శాఖ సమీక్ష పూర్తి కావడంతోనే సమావేశం మధ్యలోనుంచి వెళ్లిపోతున్నారు. అయినప్పటికీ పట్టించుకునే వారు లేకుండా పోతున్నారు. గత ఆరు నెలల్లో జరిగిన రెండు సర్వసభ్య సమావేశాలను గంట వ్యవధిలోనే ముగించారు. దీంతో మండల పరిషత్ సమావేశాల లక్ష్యంగా నెరవేరడం లేదనే విమర్శలు వస్తున్నాయి.

సమస్యలకు పరిష్కారం ఏది..?

చిట్యాల మండలంలోని ఎలికట్టె, వెలిమినేడు గ్రామాల్లో ఇంటింటికీ మిషన్ భగీరథ నల్లా కనెక్షన్లు పూర్తి స్థాయిలో ఇవ్వలేదని ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు ప్రతి సర్వసభ్య సమావేశంలో పేర్కొంటున్నారు. అంతేకాకుండా మిషన్ భగీరథ నీటి ట్యాంకులు శుభ్రం చేయకుండానే నీటిని నింపుతున్నారని ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో నల్లా కనెక్షన్ల కోసం తవ్విన సీసీ రోడ్లకు మరమ్మతులు చేయాలని ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు కోరినా ఇప్పటి వరకు పట్టించుకోలేదు. తాళ్ళవెల్లెంల, వెంబాయి, గుండ్రాంపల్లి గ్రామాల్లో ప్రభుత్వ భూములను, చెరువు శిఖం భూములను గుర్తించి కబ్జాకు గురి కాకుండా రక్షించాలని ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఎంపీటీసీలు ప్రతి సభలో కోరుతున్నప్పటికీ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. మండలంలోని వెలిమినేడు–వెల్లంకి గ్రామాల మధ్య, సుంకెనెపల్లి–వెల్లంకి గ్రామాల మధ్య బీటీ రోడ్డు నిర్మాణ పనులు, తాళ్ళవెల్లెంల–క్రిష్టాపురం గ్రామాల మధ్య ఫీడర్ చానల్ నిర్మాణ పనులు చేపట్టాలని ప్రతి సభలో ఇరిగేషన్ అధికారులను ఆ గ్రామాల ప్రజాప్రతినిధులు కోరుతున్నప్పటికీ సమస్యకు పరిష్కారం లభించడం లేదు. గ్రామాల్లో నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని ప్రజాప్రతినిధులు సభలో చెప్పినప్పుడు, పరిష్కరిస్తామని విద్యుత్ అధికారులు చెప్పి..అనంతరం ఫోన్‌కాల్ లిఫ్ట్ చేయడం లేదని ప్రజాప్రతినిధులు వాపోతున్నారు. వివిధ శాఖల అధికారులు ప్రభుత్వ కార్యక్రమాల సందర్భంగా ప్రొటోకాల్ పాటించడం లేదని సభలో ప్రతిసారి ఫిర్యాదు చేస్తున్నా పట్టించుకోవడం లేదని పలువురు సర్పంచ్‌లు పేర్కొంటున్నారు. బుధవారం జరగనున్న సమావేశంలోనైనా అధికారులు పూర్తి స్థాయిలో పాల్గొని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.

అధికారులు హాజరుకావడం లేదు



సర్వసభ్య సమావేశాలు నామామాత్రంగానే నిర్వహిస్తున్నారు. పలు శాఖల అధికారులు సమావేశాలకు సక్రమంగా హాజరు కావడం లేదు. సభలో ప్రస్తావించిన సమస్యలపై తీర్మానాలు చేసినప్పటికీ అధికారులు పరిష్కరించడం లేదు. విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తానని గత సమావేశంలో ట్రాన్స్‌కో ఏఈ చెప్పారు. ఈ విషయమై మూడు నెలలుగా మాట్లేందుకు ప్రయత్నించినప్పటికీ ఫోన్ కాల్ లిఫ్ట్ చేయడం లేదు. జిల్లా స్థాయి అధికారులు పర్యవేక్షణ చేసి సమస్యలు పరిష్కరించేందుకు సహకరించాలి.

–దేశబోయిన స్వరూప, వెలిమినేడు ఎంపీటీసీ

కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ

చిట్యాల: మండలంలోని తాళ్ళవెల్లెంల, వట్టిమర్తి గ్రామాల్లో మంగళవారం ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కాంగ్రెస్ పార్టీ జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన విజయానికి కృషిచేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. తాళ్ళవెల్లెంల, వట్టిమర్తి గ్రామాల సర్పంచ్ జనగాం రవీందర్‌గౌడ్, బుర్రి రవీందర్‌రెడ్డి, ఎంపీటీసీ వడ్డెపల్లి లక్ష్మయ్య, నాయకులు కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, కాటం వెంకటేశం, నర్రా మోహన్‌రెడ్డి, జడల చినమల్లయ్య, సాగర్ల నరేష్ పాల్గొన్నారు.